టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 135
పేజీలు : 3
శనివారం
06.12.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## భద్రాద్రి లో పిడిఎస్
# బియ్యం మాఫియా
## జిపిఎస్ ట్రాకింగ్ మార్చారు



**• కాంట్రాక్టర్, సిబ్బంది, డీలర్లు కుమ్మక్కు**

**టీ మీడియా,డిసెంబర్ 5 ,భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ వివరాలను జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ శుక్రవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. మణుగూరు చెందిన రైస్ మిల్లర్ కాంట్రాక్టర్ , సిబ్బంది, డీలర్లు అంతా కల్సి మాఫియాసభ్యులురాగ ఉన్నారు.

**అదనపు కలెక్టర్ వివరించిన ప్రకారం ...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై విశ్వసనీయ సమాచారంతో తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ టాస్క్ ఫోర్స్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అధికారులు 02. న సాయంత్రం సుమారు 4:15 గంటల సమయంలో జి.సి.సి.ఎస్ మాండల్ లెవల్ స్టాక్ పాయింట్ (ఎంఎల్ఎస్ పాయింట్), పాల్వంచలో నిఘా ఏర్పాటు చేశారు.ఈ సందరరేగా ఏపీ 20 ఏవి 1899 (బజాజ్ పల్సర్) నెంబర్ గల మోటార్ సైకిల్‌పై వచ్చిన యువకుడు త్వరలోనే స్టాక్ పాయింట్‌లోకి ప్రవేశించి, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్ సత్యవతి , డేటా ఎంట్రీ ఆపరేటర్ బనోత్ క ృష?కుమార్‌కు పత్రాలు అందజేయగా, వారు కొంత సమాచారం నమోదు చేసి తిరిగి ఆయనకు అందించారు. ఈ పరిణామంపై అనుమానంతో అధికారులు ప్రధాన గేటు వద్ద అతడిని ఆపి విచారించగా, అతడి పేరు ప్రసాంత్ అని, ఆయన **స్టేజ్-I** కాంట్రాక్టర్ ఎన్. శ్రీనివాస్‌కు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నట్లు వెల్లడించాడు.

**కాంట్రాక్టర్ వెల్లడించిన ప్రకారం,**



వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదామ్, మల్లారం నుండి సరఫరా కావాల్సిన పిడిఎస్ 'సన్న బియ్యం'ను, మోటార్ సైకిల్ ద్వారా జి పి ఎస్ ట్రాకింగ్ వ్యవస్థను మార్చి, లారీ నం. టి ఎస్ 29 టి5139కు సంబంధించిన ట్రక్ చిట్ నంబర్ 4346తో కలిసి జి.సి.సి. స్టాక్ పాయింట్‌కు తెచ్చి, అక్కడ ఎంఎల్ఎస్ పాయింట్ సిబ్బంది కలయికతో నకిలీ ఎంట్రీలు చేసి తిరిగి పంపారని నిర్ధారించారు. దీంతో అసలు లారీలో ఉన్న 600 సంచుల పిడిఎస్ బియ్యం (300 క్వింటాళ్లు) నల్లబజారుకు మళ్లించినట్లు తేలింది.

కాంట్రాక్టర్ ,సిబ్బంది, డీలర్లు కలిసి ఈ వ్యవహారంలో ఎంఎల్ఎస్ పాయింట్ సిబ్బంది, పిడిఎస్ డీలర్లు కలిసి పత్రాలలో తప్పుడు నమోదు చేసి ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం కలిగించారు. పంచనామా మరియు స్వీకార వాంగ్మూలాల ఆధారంగా ప్రసాంత్‌ను అదుపులోకి తీసుకున్నారు.

**స్టేజ్-I కాంట్రాక్టర్‌ను గుర్తింపు**

తదుపరి దర్యాప్తులో స్టేజ్-I కాంట్రాక్టర్ ఎన్. శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, ఆయన తన భార్య ఎన్. సరోజా పేరుతో కాంట్రాక్టర్‌గా వ నిచే న్న ్తున్నార ని, మణుగూరు చెందిన రైస్ మిల్లర్ నరహరి (ఎం/స్ రమ్యా రైస్ (ట్రే డ ర్స్ ) కు పిడిఎస్ బియ్యం మళ్లించేందుకు జి పి ఎస్ ట్రాకింగ్ వ్యవస్థను మార్చి లారీలను అతని మిల్లుకు తరలించేవారని ఒప్పుకున్నారు. ప్రతి లారీకి రూ.50,000/- చొప్పున ఐదు మార్లు పంపినట్లు చెప్పారు.

**లారీ డ్రైవర్ అదుపులోకి**

టి ఎస్ 29 టి 5139 నెంబర్ గల లారీని నగిరిపేట అవుట్‌స్కర్ట్స్‌లో గుర్తించి, డ్రైవర్ అనిల్ కుమార్‌ను విచారించగా, రైస్ మిల్లర్ సూచనల మేరకు లారీ నిలిపివేసినట్లు అంగీకరించాడు. లారీ స్వాధీనం చేసుకుని పంచుల సమక్షంలో పిడిఎస్ బియ్యం రికవరీ చేశారు.

**సిబ్బంది, డీలర్లు ప్రమేయం**

తదుపరి దర్యాప్తులో ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్ సత్యవతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ కృష?కుమార్ ఇద్దరూ ఒప్పుకుని, హమాలి నాగరాజు సహకారంతో పలు ఫేర్‌ప్రైస్ షాప్ డీలర్ల ఒత్తిడికి లోనై నకిలీ ఎంట్రీలు చేసినట్లు వెల్లడించారు. డీలర్లు పిడిఎస్ బియ్యం అందుకున్నట్లుగా బయోమెట్రిక్ సంతకాలు చేసి, అసలు బియ్యం మాత్రం పొందలేదని తేలింది. లారీకి నకిలీ రసీదుల కోసం ఎంఎల్ఎస్ సిబ్బంది లంచాలు కూడా స్వీకరించినట్లు విచారణలో తెలిసింది. మాఫియా రింగ్ పనిచేస్తున్నట్లుపిడిఎస్ బియ్యం మళ్లింపులో ఒక మాఫియా రింగ్ పనిచేస్తున్నట్లుభారీ స్థాయిలో ప్రభుత్వా నికి, ప్రజలకు నష్టం జరిగిందనిఈ వ్యవహారం క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ (316(5)), మిస్‌చీఫ్ (324(3)), మోసం (318(5)), క్రిమినల్ కుట్ర (61(2) %దీచీ%) కింద నేరమని తగిన సాక్ష్యాలతో నిర్ధారించబడింది.అలాగే వారు ఎస్సెంటిల్ కామడిటీస్ యాక్ట్ -1955, తెలంగాణ స్టేట్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (కంట్రోల్) ఆర్డర్ -2016 నిబంధనలను ఉల్లంఘించినట్లు స్పష్టమైంది.

**చట్టపరమైన చర్యలు**

ఈ వ్యవహారంపై సంబంధిత నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఫిర్యాదు నమోదు చేసాము. సంబంధిత చట్టాల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టబడనున్నాయి.ఈ సమావేశంలో డి సి ఓ ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, అంజయ్య ఓ ఎస్ డి తదితరులు పాల్గొన్నారు.

(1-1-367, అశోక్‌నగర్, బండారుగూడెం, మణుగూరులోని ఎంఎస్ రామా రైస్ ట్రేడర్స్, జి ఎస్ టి -36ANHPC7064L1ZR బాగోతాలు మరో కథనంలో)

# చంద్రబాబు సతీమణి వాహనాన్ని ఆపి చెక్



**టీ మీడియా,డిసెంబర్ 5 , కూసుమంచి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని పోలీసులు అడ్డుకున్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలం నాయకన్ గూడెం సమీపంలో చెక్ పోస్ట్ దగ్గర ఆమె ప్రయాణిస్తున్న వాహనాన్ని ఆపి చెక్ చేశారు. జిల్లాలో మూడవ విడత సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్న గ్రామాల్లో నామినేషన్ల గడువు ఈ రోజుతో ముగియడంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే హైద్రాబాద్ నుంచి జంగారెడ్డి గూడెం వెళ్తున్న నారా భువనేశ్వరివాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీలు చేశారు. అయితే, ఇది రొటీన్ చెకప్ లో భాగం అని కూసుమంచి సీఐ జితేందర్ తెలిపారు.కాగా, ఒకప్పుడు ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీకి కంచుకోట లాగా ఉండేది. తెలంగాణ ఏర్పడిన తరువాత కూడా ఈ జిల్లాలో టీడీపీ హవా నడిచింది. ఖమ్మం రెండు ప్రాంతాల రాజకీయాలకు ఒకప్పుడు గుమ్మంగా ఉందనేది అందరికి తెలిసిందే. ఉమ్మడి ఖమ్మం జిల్లా రెండు రాష్ట్రాలకు సరిహద్దుగా ఉంది. దీంతో ఈ ప్రాంతంలో ఎలాంటి సంఘటన జరిగినా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ లోనూ ప్రభావం చూపుతుంది

# పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**-ఎన్నికల పరిశీలకులు సుదామ రావు**




**టీ మీడియా,డిసెంబర్ 5,ఖమ్మం:** ఖమ్మం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ సిబ్బంది కేటాయింపు కొరకు రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేసామని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు.సాధారణ ఎన్నికల పరిశీలకులు, కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో నిర్వహించిన పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందరరేగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూలి నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ నిర్వహించి మండలాల వారీగా సిబ్బందిని కేటాయించడం జరిగిందని అన్నారు. 200 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 1 ఓపిఓ , 201 నుండి 400 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 2 ఓపిఓలు, 401 నుండి 650 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 3 ఓపిఓ లతో బ ృందాలు ఏర్పాటు చేసి రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ కంప్యూటర్ సాఫ్ట్వేర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసామని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించు కునేందుకు 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచడం జరిగిందని, మొదటి విడతకు మొత్తం 1582 బ ృందాలను సిద్ధం చేశామని అన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించామని అన్నారు. మొదటి విడత ఎన్నికలు జరగనున్న 192 గ్రామ పంచాయతీలకు,

మిగతా 3లో...

# బిఆర్ఎస్ తోనే గ్రామాల అభివృద్ధి

## మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



**టి మీడియా, డిసెంబర్ 5 ,నెల్లికుదురు:**బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్లుగా వార్డు సభ్యులుగా గెలిపిస్తేనే గ్రామాలు అభివ ృద్ధి చెందుతాయని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. స్థానిక ఎన్నికల పురస్కరించుకొని మండలంలోని నెల్లికుదురు సర్పంచి అభ్యర్థి పులి రామచంద్రు,శ్రీరామగిరి,ఆలేరు ఆవావిలాల,బోటి మీది తండా తదితర గ్రామాల అభ్యర్థుల గెలుపు కోసం శంకర్ నాయక్ శుక్రవారం ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఎక్కడ అమలు కాలేదన్నారు. గ్రామాలలో అభివ ృద్ధి కుంటుపడిపోయిందని విమర్శించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలలో స్మశాన వాటికలు,రైతు వేదికలు,పల్లె ప్రక ృతి వనాలు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రతి గ్రామ పంచాయతీకి చెత్త తరలించడానికి ట్రాక్టర్లను సమకూర్చిందన్నారు. అంతర్గత రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, మండల,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన సిపిఐ(ఎం) అభ్యర్థులు





**టీ మీడియా, డిసెంబర్ 05, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలంలో సిపిఐ(ఎం) అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. సిపిఎం నేతలతో కలిసి ప్రదర్శనగా నామినేషన్ కేంద్రాలకు వెళ్లి అధికారులకు నామినేషన్లు అందజేశారు. ఉసిరికాయ లపల్లి సర్పంచిగా సీపీఐ(ఎం) అభ్యర్థి బానోత్ సరోజ సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఎర్రబోడులో బీఆర్ఎస్ మద్దతు తో సీపీఐ(ఎం) అభ్యర్థి వజ్జా లక్ష్మి నామినేషన్ వేశారు. మాణిక్యారంలో సిపిఐ(ఎం) బలపర్చిన టిఆర్ఎస్ అభ్యర్థి దారావత్ శాంతి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు రమణ, మండల కార్యదర్శి కే. నరేంద్ర, వజ్జా రామారావు, బీఆర్ఎస్ నాయకులు శివరాత్రి అచ్చయ్య, సూర సుబ్బారావు, దారావత్ వికాస్, మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, సొసైటీ డైరెక్టర్ కొత్తూరి రామారావు, సీపీఐ(ఎం) మండల నాయకులు దాసరి మల్లయ్య, కే. ఉమావతి, తేజావత్ చందర్, దాసరి సైదులు, బానోత్ నాగేంద్ర, భుక్య రాజేష్, గుగులోత్ నవీన్, తేజవత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విజయం వైపు సర్పంచ్ అభ్యర్థి సదర్ లాల్

## ఊపందుకున్న రాజకీయ వేడి





**టీ మీడియా,డిసెంబర్ 5 , అశ్వాపురం** :మేజర్ పంచాయతీ అయిన అశ్వాపురం గ్రామంలో ఫుట్ బాల్ గుర్తు బనోత్ సదర్ లాల్ జోరుగా ప్రచారం కొనసాగించారు అశ్వాపురం గ్రామంలో పెద్ద ఎత్తున ఫుట్ బాల్ గుర్తుకే ఓటు వేయాలి అంటూ నినాదాలు ఇస్తూ సర్పంచ్ అభ్యర్థిని కచ్చితంగా గెలుచుకోవాలని, స్వతంత్రముగా నిర?యాలు తీసుకోగల అనుభవజ్ఞుడు, అధికార పార్టీ నుండి గ్రామాభి వ ృద్ధికి నిధులు తేగలిగిన సమర్థుడు, విద్యావంతుడు, కార్మిక రాజకీయాలలో తలపండిన నేత, కనిపించిన ప్రతి ఒక్కరినీ అక్క,చెల్లీ , అన్న, తమ్ముడు,బాబాయ్ అని ఆత్మీయంగా పలకరించే వ్యక్తిత్వం గల సదర్ లాల్ ని గెలిపించాలని ప్రచారం కొనసాగించారు.తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ మరియు గ ృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శాసన సభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మరియు డి సి సి బి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య గారి ఆదేశాలతో గ్రామ అభివ ృద్ధికి తన వంతు క ృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. ప్రలోభాలకు లొంగొద్దని పనిచేసే నాయకుడిని స్వార్థం లేని నాయకుడిని ఎన్నుకోవాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత,వార్డు అభ్యర్థులు వేములపల్లి హాషిత,కొమరం కౌసల్యగుర్రం త్రివేణి, నూకల లింగయ్య, సవలం అనిల్, నాయకులు వేములపల్లి రమేష్, షేక్ ఖధీర్,బూతం వెంకటేశ్వర్లు, తాడబోయిన వెంకటేశ్వర్లు, వలబోజు మురళీక ృష?, టీ డీ పి వాసు,ఇలాసాగరపు వరప్రసాద్, చుంచు ప్రదీప్ పాల్గొన్నారు.

## సర్పంచి వార్డు అభ్యర్థులకు అవగాహన



**టి మీడియా, డిసెంబర్ 5, నెల్లికుదురు:** స్థానిక ఎన్నికలు పురస్కరించుకొని నెల్లికు దురు రైతు వేదికలో మండ లంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచి, వార్డు సభ్యులు అభ్యర్థులకు తహసిల్దార్ చందా నరేష్ అధ్యక్షతన శుక్ర వారం పోలీస్,ఎన్నికల ఖర్చు పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎఫ్ఎస్టి, వివిఎస్టి బ ృందాలు, ఎంపీ ఓ తదితర అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించారు.అభ్యర్థులకు ఎన్నికల నియమాలు, నిబంధనలు, ప్రవర్తనా నియమావళి,ఖర్చు,రికార్డుల నిర్వహణ, ఓటర్లకు ప్రయోజనాల వాగ్దానాలు చేయరాదు, వాహనాల వినియోగం, అనుమతులు, సామాజిక మాధ్యమాలవినియోగంలో జాగ్రత్తలు వంటి అంశాలపై ఆయా అధికారులు వివరించారు.స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక మరియు శాంతియుత ఎన్నికల నిర్వహణ కోసం ప్రతిఅభ్యర్థి,బ ృందాలు పూర్తిగా సహకరించాలనికోరారు. కార్యక్రమంలోసిఐసత్యనారాయణ,ఎస్సై చిర్ర రమేష్ బాబు,ఎంపీ ఓ పద్మ,ఎలక్షన్ అధికారులు అభ్యర్థులు పాల్గొన్నారు.

# కమలాపురం పంచాయతీ ఏకగ్రీవం

- సర్పంచిగా వడ్డె సులోచన...
- ఉప సర్పంచిగా దూదిపాళ్ల భాస్కర్‌రావు
- ఏకగ్రీవం లో సీఎం పీఆర్వో, ఎన్ఆర్ఐల కృషి..













**టీ మీడియా,డిసెంబర్ 05, సింగరేణి (కారేపల్లి):** సింగరేణి మండలం కమలాపురం పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవమైంది. నామినేషన్ల గడువు ఆఖరిరోజైన శుక్రవారం సాయంత్రానికి అన్ని స్థానాలకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలైంది. ఏకగ్రీవాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.గ్రామంలో 8 వార్డులుండగా రెండు వార్డులు జనరల్, రెండు వార్డులు జనరల్ మహిళ, నాలుగు వార్డులు ఎస్టీలకు రిజర్వు అయ్యాయి. సర్పంచిగా వడ్డె సులోచన అలియాస్ రాథోడ్ సులోచన (కాంగ్రెస్), 1వ వార్డు సభ్యునిగా గుత్తా గంగయ్య (కాంగ్రెస్), 2వ వార్డు సభ్యునిగా దూదిపాళ్ళ భాస్కర్ రావు (టీడీపీ), 5వ వార్డు సభ్యురాలిగా అన్నాప్రగడ శాంత కుమారి (టీడీపీ), 6వ వార్డు సభ్యురాలిగా శాగంటి వాణిశ్రీ (కాంగ్రెస్), 7వ వార్డు సభ్యురాలిగా బండి జ్యోతి (కాంగ్రెస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండో వార్డు సభ్యుడు దూదిపాళ్ళ భాస్కర్ రావును (తెలుగు దేశం పార్టీ) ఉప సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని గ్రామస్థులు నిర?యించుకున్నారు...

### నాడు రాజకీయ ఘర్షణలు.. నేడు ఐక్యతా రాగం

సింగరేణి మండలంలో కమలాపురం అంటేనే రాజకీయ ఘర్షణలకు కేంద్రం.. సీపీఐ.. కాంగ్రెస్ వర్గాల మధ్య 40 ఏళ్లకుపైగా.. టీడీపీ కాంగ్రెస్ వర్గాల మధ్య పాతికేళ్లకుపైగా ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఘర్షణలను నివారించలేని పోలీసు శాఖ ఓ దశలో చిన్నకేసులో గ్రామానికి చెందిన 70 మందికిపైగా వరంగల్ సెంట్రల్ జైలుకు పంపింది. తర్వాత కాలంలో క్రమంగా ఘర్షణలు తగ్గుముఖం పట్టినా రాజకీయ వైరం కొనసాగింది. గత శాసనసభ ఎన్నికల సమయంలోనూ కొంత ఉద్రిక్తత నెలకొంది. గ్రామానికి చెందిన ముఖ్యమంత్రి పీఆర్వో దూదిపాళ్ళ విజయ్, ఎన్ఆర్ఐలు రేపాల సతీష్, వడ్డె సంపత్, శాగంటి లక్ష్మీనారాయణ తదితరులు గ్రామస్థులను ఐక్యం చేసి ఏకగ్రీవంగా చేసేందుకు ప్రయత్నించారు. ఇందుకు గ్రామానికి చెందిన కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్ నాయకులు సహకరించారు.

వడ్డె సులోచన గత ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుతో సర్పంచిగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ దఫా ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ కాంగ్రెస్ నేత వడ్డె సీతారామయ్య చిన్న కుమారుడైన రంగారావు సతీమణి ఆమె. సీతారామయ్య కుటుంబం తొలి నుంచి కాంగ్రెస్‌లోనే కొనసాగుతోంది. తెలుగుదేశం పార్టీ ఆవిరావేం నుంచి కొనసాగుతూ మండలంలో ముఖ్య నాయకునిగా ఉన్న దూదిపాళ్ళ భాస్కర్ రావు ఉప సర్పంచిగా ఎన్నికయ్యారు. భాస్కర్ రావు ఆధ్వర్యంలో కమలాపురంలో ప్రతి ఏటా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తుంటారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 2016లో కమలాపురంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. భారీ ఎత్తున జరిగిన కార్యక్రమంలో నాడు టీడీపీ నేతలుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి, సీతక్క, సండ్ర వెంకటవీరయ్య, పోట్ల నాగేశ్వరరావు, హరిప్రియ, ప్రస్తుత ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఒక్క ఎస్టీ కుటుంబం లేని గ్రామం

షెడ్యూల్ ఏరియాలోని కమలాపురం గ్రామంలో ఒక్క ఎస్టీ కుటుంబం లేదు. ప్రస్తుతం సర్పంచిగా ఎన్నికైన సులోచన, అయిదో వార్డు సభ్యురాలు శాంత కుమారికి గ్రామానికి చెందిన జనరల్ కులాలకు చెందిన వ్యక్తులను వివాహం చేసుకున్నారు. రిజర్వేషన్లు వీరికి అనుకూలించాయి. రిజర్వేషన్లకు తగినట్లు అభ్యర్థులు లేకపోవడంతో 3, 4, 8వ వార్డులు వచ్చే అయిదేళ్లు ఖాళీగానే ఉండనున్నాయి.

## పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

1740 వార్డులకు 20 శాతం సిబ్బంది రిజర్వ్ కలిపి 1899 పోలింగ్ అధికారులు, 2321 ఓపిఓ లను నియమించామని తెలిపారు. 235 పోలింగ్ కేంద్రాలలో ఉన్న 1740 పోలింగ్ స్టేషన్ లలో మొదటి విడత పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు సిబ్బంది సకాలంలో హాజరయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారిణి చైతన్య జైని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్నడీఎస్పీ

**టీ మీడియా,డిసెంబర్ 5,కొత్తగూడెం:** డీఎస్పీ అబ్దుల్ రహమాన్ మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి రక్తస్రావం జరుగుతున్న ఇద్దరు మహిళలకు మహిళలకు ధైర్యం చెప్పారు. అధికారిక పర్యటన నిమిత్తం వెళ్తున్న సమయంలో గాయపడిన మహిళలను గమనించిన ఆయన వారి వద్దకు వెళ్లి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. "ఏమీ కాదు%'% నేను ఉన్నాను, భయపడాల్సిన పనిలేదు" అని వారికి ధైర్యం చెప్పారు. అంబులెన్స్ రావడం ఆలస్యం అవుతుందని తెలిసి, ఒక ఆటోను మాట్లాడి వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా నడవలేక ఇబ్బంది పడుతున్న మహిళలను ఆయనే స్వయంగా ఆటో ఎక్కించారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న వోల్వో

**టీ మీడియా,డిసెంబర్ 5,రామవరం :** సింగరేణి కొత్తగూడెం ఏరియా వెంకటేష్ ఖని ఓపెన్ కాస్ట్ లో శుక్రవారం ఉదయం మొదటి షిఫ్ట్ లో వోల్వో ప్రమాదం జరిగింది. ఓవర్ బర్డెన్ (మట్టి తొలగింపు) డంప్ చేయడానికి వెళ్తుండగా డ్రైవర్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. క్వారీలో రహదారి వెడల్పు తక్కువగా ఉండడం వల్ల ప్రమాదం జరిగినట్లు కార్మికులు తెలిపారు. క్వారీలో రహదారి వెడల్పు ఉండాల్సిన దానికంటే తక్కువగా ఉండడం వల్ల తరచూ జరుగుతున్న ప్రమాదాలు జరుగుతున్నట్లు చెబుతున్నారు. గతంలో అదేచోట ఓబి డంప్ చేస్తుండగావోల్వో పల్టికొట్టిన సంఘటన జరగకముందే మరొక సంఘటన చోటుచేసుకుంది. పూర్తిస్థాయిలో భద్రత ప్రమాణాలు పాటించక పోవడంతోనే ఇలా వరుస ప్రమాదాలు సంభవిస్తున్నట్లు, ఇప్పటికైనా అధికారులు స్పందించి భద్రతా చర్యలు చేపట్టాల్సిందిగా కార్మికులు కోరుతున్నారు. ప్రమాద విషయమై వెంకటేష్ ఖని మేనేజర్ మురళిని వివరణ కోరగా.. ఏసీ వోల్వో క్యాబిన్ కారణంగా అప్పటికే టిఫిన్ చేసి ఉండడంతో కన్ను అంటుకున్నదని, దీంతో ప్రమాదం చోటుచేసుకుందని డ్రైవర్ రాత పూర్వకంగా రాసి ఇచ్చినట్లు చెప్పడం కొసమెరుపు.



## శ్రీనిధి విద్యా సంస్థల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

**టీ మీడియా,డిసెంబర్ 5మధిర:** పట్టణంలోని స్వామి అయ్యప్ప దేవాలయంలో శు క్రవారం మధిర పట్టణానికి చెందిన శ్రీనిధి విద్యాసంస్థల డైరెక్టర్ చందు,వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలోలిస్వామివారికి గణపతి హోమం,ఉదయాస్త మాన పూజలు నిర్వహించి అనంతరం స్వామివారికి దూపదీప నైవేద్యాలతో,ప్రత్యేక మంగళ హారతులతో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అంద జేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,ఆలయ కమిటీ సభ్యులు,పెద్ద సంఖ్యలో స్థానిక అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# తారా సింగ్ తండాలో పోలీస్ కార్డెన్ సర్చ్

- మద్యం విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు
- సిఐ సత్యనారాయణ ఎస్సై కరుణాకర్



**టీ మీడియా ,డిసెంబర్ 5 ,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం తారా సింగ్ తండాలో ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు డి. ఎస్. పి తిరుపతిరావు ఆధ్వర్యంలో సీఐ సత్యనారాయణ పర్యవేక్షణలో ఎస్సై కరుణాకర్ వివిధ మండలాల ఎస్సై లతో కలిసి శుక్రవారం గార్డెన్సర్చ్ నిర్వహించారు. బెల్టు షాపుల నిర్వాహకుల నుంచి అక్రమ మద్యంతో పాటు,నాటు సారాయి తయారీదారుల నుంచి బెల్లం పానకన్ని పెద్ద ఎత్తున పట్టుకొని సీజ్ చేశారు. పానకం ధ్వంసం చేశారు.సంబంధిత వ్యక్తులపై కేసుల నమోదు చేశారు.

### విక్రయ దారులపై కఠిన చర్యలు: సిఐ,ఎస్ఐ

స్థానిక సంస్థల ఎన్నికలు పురస్కరించుకొని ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం విక్రయించే వారిపై,నాటు సారా తయారీకి పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కేసముద్రం సీఐ సత్యనారాయణ, స్థానిక ఎస్సై గంగారపు కరుణాకర్ హెచ్చరించారు. గుడుంబా తయారు చేసే వారిని ఉపేక్షించేది లేదన్నారు. విద్వేష ప్రచారాలకు పాల్పడిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో నెల్లికుదురు, కేసముద్రం ఎస్సైలు చిర్ర రమేష్ బాబు,క్రాంతి కిరణ్,ఏఎస్ఐ నరేష్ పోలీసులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి స్వగ్రామంలో ఏకగ్రీవం

- కాంగ్రెస్ అభ్యర్థికే సర్వసమ్మతి
- సర్పంచ్‌గా గొల్లమండల వెంకటేశ్వర్లు



**టీ మీడియా,డిసెంబర్ 5,కల్లూరు :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగ్రామం కల్లూరు మండలం నారాయణపురం పంచాయతీలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఖరారైంది. మండల పరిధిలో మూడో విడతలో జరగాల్సిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గొల్లమండల వెంకటేశ్వర్లు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో పోటీ లేకుండానే ఫలితం తేలిపోయింది.

### -గ్రామ అభివృద్ధి కోసం ఏక కంఠం

ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ చేసిన ఈ స్థానానికి గ్రామాభివృద్ధి ప్రధాన ధ్యేయంగా గ్రామ పెద్దలు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు ఒకే అభిప్రాయంతో ముందుకొచ్చారు. రాజకీయాలను పక్కనబెట్టి కాంగ్రెస్ అభ్యర్థికి సర్వసభ్య మద్దతు ప్రకటించారు.



### ప్రసాద్ రెడ్డి సమన్వయం

ఈ ఏకగ్రీవానికి మంత్రి సోదరుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. గ్రామంలోని అన్ని వర్గాల నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి అభిప్రాయ భేదాలను సర్దుబాటు చేసి ఏకాభిప్రాయాన్ని ఏర్పరిచారు. దీంతో పంచాయతీ పాలకవర్గం మొత్తం ఏకగ్రీవంగా ఏర్పడే దిశగా మార్గం సుగమమైంది.

### పొంగులేటి అభినందనలు

ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటేశ్వర్లుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపురం అభివ ృద్ధి పథంలో ఇది శుభ సూచికమని మంత్రి వ్యాఖ్యానించారు. స్వగ్రామం ఏకగ్రీవం కావడంతో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వెల్లివిరుస్తోంది.



## జూనియర్ కబడ్డీలో ఖమ్మంకి మూడో స్థానం

**టీ మీడియా,డిసెంబర్ 5,ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల కబడ్డీ పోటీలు నల్గొండ జిల్లా హాలియాలో ఈ నెల 2 నుంచి 4 వరకు జరిగాయి. మొత్తం 33 జిల్లాల జట్లు బరిలోకి దిగిన ఈ పోటీల్లో ఖమ్మం జిల్లా బాలికలు అద్భుత ప్రతిభ కనబరచి మూడో స్థానాన్ని సాధించారు.ఖమ్మం జట్టు సాధించిన విజయంపై జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి క్రీడాకారిణులను అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.డీవైఎస్ఓ సునీల్ రెడ్డి, అసోసియేషన్ నాయకులు సామినేని హరిప్రసాద్, మోతారపు సుధాకర్, ప్రసాద్ రావు, డాక్టర్ సుధాకర్ తదితరులు జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల క్రిస్టఫర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 'సూపర్‌ఫాస్ట్ రైళ్లకు ఖమ్మంలో హాల్టింగ్

- రద్దయిన రైళ్లను పునరుద్ధరించండి
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వినతి



**టీ మీడియా,డిసెంబర్ 5ఖమ్మం :** జిల్లా కేంద్రంతో పాటు వర్తక, వ్యాపార కేంద్రంగా ఉన్న ఖమ్మంలో పలు సూపర్‌ఫాస్ట్ రైళ్లకు హాల్టింగ్ సదుపాయం కల్పించాలని, కొవిడ్ వ్యాప్తి సమయంలో జిల్లాలో రద్దు చేసిన పలు ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణ?వ్‌ను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పార్లమెంట్ ఆవరణలో రైల్వే మంత్రిని కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన రైల్వే సమస్యలపై వినతి పత్రం అందజేశారు. బిహార్, ఢిల్లీ, రాజస్థాన్ వైపు వెళ్లే ప్రయాణికులకు సౌలభ్యంగా గయా మాస్, స్వర? జయంతి, జైపూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఖమ్మంలో నిలపాలని విజ్ఞప్తి చేశారు. ఇరుముడి ధరించి, అయ్యప్ప సన్నిధానం శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఖమ్మంలో కేరళ ఎక్స్‌ప్రెస్ కు హాల్టింగ్ సదుపాయం కల్పించాలని కోరారు.గార్ల రైల్వే స్టేషన్‌లో శాతవాహన, ఇంటర్ సిటీ రైళ్లను ఆపడంతో పాటు స్టేషన్ అభివ ృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కొవిడ్ వ్యాప్తి సమయంలో ఉమ్మడి జిల్లాలో రద్దు చేసిన కాజీపేట – విజయవాడ, డోర్నకల్ – భద్రాచలం, కాజీపేట – మణుగూరు, కొల్లాపూర్ ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని, కాకతీయ ప్యాసింజర్ రైలుకు తడికలపూడి, చీమలపాడు, బేతంపూడి స్టేషన్లలో హాల్టింగ్ సదుపాయం కల్పించాలని వినతి పత్రంలో కోరారు. కాజీపేట-విజయవాడ ప్యాసింజర్ రైలును తిరుపతి వరకు పొడిగించి తిరుమల వెళ్లే భక్తుల ఇబ్బందులు తొలగించాలన్నారు. భద్రాచలం రోడ్ నుండి సికింద్రాబాద్ కు ఉదయం పూట మరో రైలును మంజూరు చేయాలని ఎంపీ రవిచంద్ర కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.